క్లుప్తంగా

శివగంగ రాజరాజేశ్వర ఆలయానికి భక్తుల తాడికి



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పుష్పాభిషేకం నిర్వహించారు. శివుడి పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, ఆలయ డైరెక్టర్లు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

'ఇంద్రవెల్లి'కి తరలిన కాంగ్రెస్ నాయకులు



ఇంద్రవెల్లి అమరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న జంగారెడ్డి తదితరులు

కందుకూరు: కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్రవెల్లిలో చేపట్టిన బహిరంగ సభకు టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డితో పాటు పలువురు నాయకులు తరలివెళ్లారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు ప్రశాంత్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, సంగారెడ్డి, శ్రీధర్ తదితరులున్నారు.

పరామర్శ



సమద్ బిన్ సిద్ధిఖీ కుటుంబ సభ్యులతో ఎంబీటీ నేత అంజదుల్లా ఖాన్

పహాడీషరీఫ్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జల్‌పల్లి మున్సిపాలిటీ ఎర్రకుంటకు చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు సమద్ బిన్ సిద్ధిఖీ కుటుంబ సభ్యులను శుక్రవారం ఎంబీటీ నేత అంజదుల్లా ఖాన్ పరామర్శించారు. ప్రజాసేవ కోసం నిత్యం పరితపించే సిద్ధిఖీ చిన్న వయసులో మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని సిద్ధిఖీ సోదరుడు హామెద్ బిన్ సిద్దిఖీకి భరోసా ఇచ్చారు. ఆయన వెంట ముస్తఫా మహమూద్, బీఆర్‌ఎస్ నాయకులు సయ్యద్ అబ్దుల్ రవూఫ్, అంజద్ ఖాన్ తదితరులున్నారు.

స్ఫూర్తిలో 'బీ గుడ్ డూ గుడ్'



ప్రశంసా పత్రాలను అందచేస్తున్న నిర్వాహకులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధి నాదర్‌గుల్‌లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో ఫిట్‌నెస్ క్లబ్ ఆఫీస్ బేరర్లు, సంస్కృతి ఫౌండేషన్ మరియు మిథానీలు కలిసి శుక్రవారం సంయుక్తంగా సుపోషణ్ సమిష్టి-వివేక్ బ్యాండ్-2024 పేరుతో బీ గుడ్ డూ గుడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఆధ్యాపకులు తీసుకోవలసిన వర్క్‌షాప్‌లు, విద్యార్థుల భవిష్యత్ ఆధారంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఉత్తమంగా వ్యవహరించిన వారికి ప్రశాంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఫిట్‌నెస్ క్లబ్ మెంటర్లు, ఆఫీస్ బేరర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'తో వలసల నివారణ

ఇబ్రహీంపట్నం: జాతీయ ఉపాధి హామీ పథకంతో వలసలను నివారించవచ్చని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా రూపొందించుకున్న నేపథ్యంలో శుక్రవారం రాయపోల్ గ్రామంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం 2005 ఫిబ్రవరి 2న వచ్చిందన్నారు. ఈ చట్టంతో కూలీలు పనికోరే హక్కు పొందారన్నారు. ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నూతన పాలన

- పంచాయతీలకు ప్రత్యేకాధికారులు
- 18 గ్రామాలకు గెజిటెడ్ అధికారులను నియమించిన కలెక్టర్

మహేశ్వరం: గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. మహేశ్వరం మండలంలోని మొత్తం 31 గ్రామ పంచాయతీకు 18 మంది గెజిటెడ్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మేజర్ గ్రామ పంచాయతీలకు ఒక్కో ప్రత్యేకాధికారిని నియమించి, చిన్న గ్రామ పంచాయతీలకు రెండుంటికి కలిసి ఒక్కో అధికారిని నియమించారు.

ముగిసిన పదవీకాలం

కందుకూరు: మండల పరిధిలోని 35 పంచాయతీల సర్పంచుల పదవీ కాలం ముగిసింది. శుక్రవారం నుంచి వారి స్థానంలో ఉన్నతాధికారులు ప్రత్యేకాధికారులను నియమించారు. పర్సనల్ ఇన్‌చార్జిలుగా తమనే కొనసాగించాలని విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోలేదు. పలువురు సర్పంచ్‌లు మాత్రం తాము చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.

మహేశ్వరం మండల ప్రత్యేకాధికారుల వివరాలు

పేరు	హోదా	గ్రామం
బి.నర్సింహ	ఎంపీడీఓ	మహేశ్వరం
మహమూద్ అలీ	తహసీల్దార్	అమీర్‌పేట్
వి.నవత	డిప్యూటీ తహసీల్దార్	నాగారం, పడమటి తండా
రవీందర్‌రెడ్డి	ఎంపీఓ	తుమ్మలూరు, మొహబ్బత్‌నగర్
షబానా హుస్సేన్	ఐసీడీఎస్ సీడీపీఓ	సిరిగిరిపురం, గంగారం
సీహెచ్.రాంప్రసాద్‌రెడ్డి	పంచాయతీరాజ్ ఏఈ	దుబ్బచర్ల, సుభాన్‌పూర్
వి.సృజన	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	మన్సాన్‌పల్లి,ఉప్పుగడ్డ తండా
డి.నాగమణి	వ్యవసాయ శాఖ ఏఓ	కోళ్లపడకల్, దిల్‌వార్‌గూడ
కేసీ విశ్వేశ్వర్	పశువైద్యాధికారి	పెండ్యాల్, కల్వకోల్
పి.అరుణ్‌కుమార్	ఏఈఈ	ఘట్టుపల్లి, ఆకన్‌పల్లి
టి.సీతారామయ్య	డీఈఈ	గొల్లూరు, హబీబుల్లాగూడ
వై.సౌమ్య	ఉద్యానవన అధికారి	పెద్దమ్మ తండా, చిన్న తూప్ర
బీఎస్.రోహిత్ మోజెస్	ఏఈఈ	నాగుల్‌దోని తండా, కొత్వాల్ చెర్వు తండా
వై.శ్రీనివాస్‌రెడ్డి	డీఈఈ	నందుపల్లి, డబిల్‌గూడ
గోవింద్	ఏఈఈ	పోరండ్ల
గిరీష్ దేశ్‌ముఖ్	పశువైద్యాధికారి	హర్షగూడ
పి.యాదగిరి	ఏఓ-టెక్నికల్ సీహెచ్	నాగిరెడ్డిపల్లి
విజయ	ఆర్‌అండ్‌బీ ఏఈఈ	రామచంద్రాగూడ



కందుకూరు మండల ప్రత్యేకాధికారులు

పేరు	హోదా	గ్రామం
వై.లావణ్య	ఎంఈఓ	నేదునూరు
ఎం.సతీష్	ఏఈ పీఆర్	మీర్‌ఖాన్‌పేట సార్లరావులపల్లి, బేగరికంచె, ఆకులమైలారం
కె.ప్రణీత్	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	గుమ్మడవెల్లి, కొలన్‌గూడ
ఎస్.వెంకట్రామలు	ఎంపీడీఓ	కందుకూరు, కొత్తగూడ, దెబ్బడగూడ
డాక్టర్ సంధ్యారాణి	పశువైద్యురాలు	లేమూరు, అగర్‌మియాగూడ, సరస్వతిగూడ
పి.శ్రీహరి	ఆర్‌అండ్‌బీ ఏఈఈ	గూడూరు, అన్నోజిగూడ, కటికపల్లి
ఎండీ ఖాజా అఖిదుద్దీన్	ఇరిగేషన్ ఏఈఈ	జైత్వారం, బాచుపల్లి, కొత్తూర్
డాక్టర్ ఎం.రేవతి	పశువైద్యురాలు	ముచ్చర్ల, సాయిరెడ్డిగూడ, దాసర్లపల్లి, దాసర్లపల్లితండా
కె.జగన్మోహన్‌రెడ్డి	ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ	పులిమామిడి, దావూద్‌గూడతండా, పెద్దమ్మతండా
ఎండీ తాజుద్దీన్	నాయబ్ తహసీల్దార్	చిప్పలపల్లి, మురళీనగర్, ధన్నారం
కె.గోపాల్	తహసీల్దార్	రాచులూరు, బేగంపేట, బైరాగిగూడ
డాక్టర్ ఎండీ.షాహిన్‌షేక్	పశువైద్యుడు	తిమ్మాపూర్, మాదాపూర్, జబ్బార్‌గూడ

పర్మిట్ రూముల్లో తినుబండారాలు విక్రయించొద్దు

ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ ఎస్పీ ప్రదీప్‌రావు

హస్తినాపురం: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాపుల్లో పర్మిట్‌రూమ్‌లు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా తినుబండారాలు విక్రయిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ ఎస్పీ ప్రదీప్‌రావు హెచ్చరించారు. హస్తినాపురం చౌరస్తా సమీపంలో నాగార్జున సాగర్ రహదారిపై నివాస ప్రాంతంలో ఏర్పాటు చేసిన డైమండ్ లిక్కర్‌మార్టుపై వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూమ్ నిర్మించి బార్‌ను తలపించేలా తినుబండారాలను ఏర్పాటు చేసినందుకు కేసు నమోదు చేశారు. సరూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ, వైన్‌షాపుల్లో పర్మిట్‌రూమ్‌లు వంద మీటర్ల వరకు మాత్రమే నిర్మించాలని, అందులో ఎలాంటి తినుబండారాలు ఏర్పాటు చేయవద్దని, అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డైమండ్ లిక్కర్ మార్టుపై కేసు నమోదు చేశామని, ఈ కేసు వివరాలను కమిషనర్‌కు పంపిస్తామన్నారు. లిక్కర్ మార్టు నిబంధనలు అతిక్రమించినందుకు దాదాపు లక్షకు పైగా జరిమానా విధించే అవకాశం ఉందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ ఎస్‌ఐ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేఖర్‌రెడ్డి

హస్తినాపురం: రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా హస్తినాపురం విశ్వేశ్వరయ్య ఇంజినీర్స్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంకాల శేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.

నేదునూరు పాలకవర్గానికి సన్మానం



నేదునూరులో పాలకవర్గాన్ని సన్మానిస్తున్న అధికారులు

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరులో ఐదేళ్ల పదవీ కాలం ముగించుకున్న సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బి.శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గానికి పంచాయతీ కార్యదర్శి నీలం రాఘేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించి వీడ్కోలు పలికారు. ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లావణ్య, వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి, పదవీ కాలం ముగించుకున్న వార్డు సభ్యులు ఎండీ అఫ్జల్ బేగ్, గంగుల అఖిల, దేవరకొండ అనసూయ, సోమరాజు వెంకటేష్, ఆండాలు, సంతోష, నోముల సువర్ణ, మిద్దె పద్మమ్మ, ఎగిరిశెట్టి నరసింహ, మన్యం కరుణాకర్‌రెడ్డి, కందుల మత్యాస్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అలంకార ప్రాయంగా 'రోబోటిక్'

- నిర్వహణ లేక నిరుపయోగంగా మారిన మిషన్
- ఏడాది నుంచి నీటి ఒడ్డునే..
- పరికరాలు ఎత్తుకెళ్తున్న దొంగలు



చందన చెరువులో శిథిలావస్థకు చేరుకుంటున్న రోబోటిక్ యంత్రం

మీర్‌పేట: గుర్రపుడెక్క తొలగింపునకు తీసుకువచ్చిన యంత్రం నిరుపయోగంగా మారి పాడయ్యే దుస్థితికి చేరింది. కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువులోని గుర్రపుడెక్క, వ్యర్థాలను తొలగించేందుకు గాను రూ.16లక్షలు విలువ చేసే సోలార్‌తో పనిచేసే రోబోటిక్ మిషన్ (యంత్రాన్ని) గతేడాది ప్రారంభించారు. ప్రారంభించిన మొదటిరోజు గంట సేపు.. ఆ తరువాత ఓ నాలుగుసార్లు మాత్రమే ఈ యంత్రాన్ని వినియోగించారని వాకర్స్ తెలిపారు. అనంతరం యంత్రాన్ని చెరువులోని బతుకమ్మ ఘాట్ వైపు ఓ మూలన తాళ్ళతో కట్టేసి ఉంచారు. నిర్వహణ లేక ఇది అలంకార ప్రాయంగా మారిందని ప్రజలకు చర్చించుకుంటున్నారు. నాడు యంత్రాన్ని లాంఛనంగా ప్రారంభించిన కార్పొరేషన్ అధికారులు కొంత కాలంగా పట్టించుకోకపోవడంతో యంత్రం శిథిలమై పాడైపోతోందని వాకర్స్ వాపోతున్నారు.

పరికరాలు మాయం

ఆర్భాటంగా యంత్రాన్ని తీసుకొచ్చి ప్రారంభించి ఆ తరువాత గాలికి వదిలేయడంతో ఏడాదిగా ఖాళీగానే పడివుందని, ఇటీవల దొంగలు యంత్రానికి అమర్చిన సీసీ కెమెరా, డోర్‌లతో పాటు ఇతర పరికరాలను ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అదే విధంగా నీటిలోనే ఉంచడంతో విలువైన బ్యాటరీలు సైతం పాడయ్యాయని వాకర్స్ చెప్పారు. తీసుకొచ్చిన యంత్రం ఎందుకూ పనికిరాకుండా కొన్ని నెలలుగా ఓ మూలన ఉండటం.. సంబంధిత అధికారులు కూడా పట్టించుకోకపోవడంపై స్థానికులు, వాకర్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యాటకంగా చెరువును అభివృద్ధి చేయడంతో స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో సేదతీరేందుకు వస్తుంటారు. కార్పొరేషన్ అధికారులు చెరువు వద్ద నిర్వహణతో పాటు పర్యవేక్షణ సైతం అవసరమని వాకర్స్ సూచిస్తున్నారు.

> **మరమ్మతులు చేయాలి**
>
> యంత్రాన్ని ప్రారంభించిన కొన్ని రోజులకే పనితీరు సరిగ్గా లేకపోవడంతో మరమ్మతులు చేయాలని సదరు ఏజెన్సీకి సూచించాం. యంత్రానికి మరమ్మతులు పూర్తయ్యాకే పనితీరు బావుంటే పనులు కొనసాగిస్తాం.
>
> – శ్రీనివాసులు, ఏఈ, మీర్‌పేట కార్పొరేషన్

రోడ్లపై చెత్త వేసే వారిపై చర్యలు



పీ అండ్ టీ కాలనీలో రహదారుల పక్కన చెత్తను తొలగింప జేస్తున్న కార్పొరేటర్

చైతన్యపురి: మార్కెట్లలో విక్రయించగా మిగిలిన కూరగాయలు, పండ్లు రోడ్లపై పారవేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కూరగాయల సంతలో మిగిలిపోయిన, కుళ్లిపోయిన కూరగాయలను పీ అండ్ టీ కాలనీ ప్రధాన రోడ్డు పక్కన పారవేయడం వల్ల తీవ్ర అసౌకర్యం కలుగుతోందని వచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ శానిటేషన్ సిబ్బందిని పిలిపించారు. రోడ్లపక్కన ఉన్న చెత్తను ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఇళ్లలోని చెత్త సేకరించే స్వచ్ఛ రిక్షా కార్మికులు రోడ్లపై చెత్తను డంప్ చేస్తున్నా శానిటేషన్ సూపర్‌వైజర్లు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. కాలనీల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత శానిటేషన్ సూపర్‌వైజర్లదే అని అన్నారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాంకీ వార్డు ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోత్స్న, స్థానికులు దాసరి జయప్రకాష్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, టింకు, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

గుడిలో చోరీ చేసిన పాతనేరస్తుడి అరెస్టు

చైతన్యపురి: చెడు అలవాట్లకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం చైతన్యపురి బస్‌స్టాప్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని క్రైమ్ పార్టీ సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనం విషయం బయటపడింది. షేక్‌పేటకు చెందిన గాజుల ప్రశాంత్ అలియాస్ క్రీసుదాసు (24) మద్యంతో పాటు చెడు అలవాట్లకు బానిసై సులువుగా డబ్బు సంపాదించేందుకు నేరాల బాటపట్టాడు. ఇదే క్రమంలో అల్కాపురి కాలనీలోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం తాళాలు పగలగొట్టి 17 గ్రాముల బంగారు పుస్తెలు, వెండి వస్తువులు, క్యాష్ కౌంటర్‌లోని రూ.7,461 నగదు దొంగిలించినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. నిందితుడు ప్రశాంత్ పాత నేరస్తుడని, సూర్యాపేట, కోదాడ, కట్టంగూరు, నార్సింగ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 12 కేసులు నమోదై ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అవసరం



గవర్నర్ తమిళిసైకి భగవద్గీతను అందజేస్తున్న శ్రీనివాస్‌యాదవ్, ఉమేష్‌కుమార్‌యాదవ్

వనస్థలిపురం: వనస్థలిపురానికి చెందిన నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరిస్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు నక్క శ్రీనివాస్‌యాదవ్, నక్క ఉమేష్‌కుమార్‌యాదవ్‌లు శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసైని మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు భగవద్గీతను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తగు ప్రోత్సాహకాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు గవర్నర్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి వచ్చే బడ్జెట్ సమావేశాలలో అత్యధిక నిధులు కేటాయించేలా చొరవ చూపాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గుండాల గోవర్ధన్ పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌నాయక్



మాట్లాడుతున్న రమేశ్‌నాయక్

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని శ్రీరమణ కాలనీలో జరిగిన భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కెతావత్ రమేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన హస్తినాపురంలో విలేకరులతో మాట్లాడుతూ, శ్రీరమణకాలనీలోని సర్వే నంబర్ 60లో 1983లో లేఅవుట్ చేసి ప్లాట్లు విక్రయించారని, ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారు నగరంతో పాటు దేశ, విదేశాల్లో ఉన్నారన్నారు. ఇదే అదునుగా చేసుకొని కొంతమంది భూకబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాలకు తెరలేపారన్నారు. సుమారు 10 ప్లాట్లను కబ్జాచేసి, ఆ స్థలంలో కొంత భాగం నకిలీ డాక్యుమెంట్లతో ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్లు కూడా చేశారన్నారు. కబ్జా చేసిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ అధికారులు అనుమతులు ఇచ్చారని రమేశ్‌నాయక్ ఆరోపించారు. సర్వే నంబర్ 60లోని ప్లాట్ల కబ్జాపై రెవెన్యూ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని, రిజిస్ట్రేషన్లు చేసిన సబ్‌రిజిస్ట్రార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రామాచారి, లింగయ్య పాల్గొన్నారు.

పీఏసీయస్ చైర్మన్‌గా యాదయ్య

మంచాల: మంచాల పీఏసీయస్ తాత్కాలిక చైర్మన్‌గా బోద్రమోని యాదయ్యను నియమిస్తున్నట్లు డీసీఓ దాత్రిదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పీఏసీయస్ చైర్మన్‌గా ఉన్న పుల్లారెడ్డిని అనర్హుడిగా ప్రకటించిన విషయం తెలిసిందే. చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న యాదయ్య మాట్లాడుతూ అధికారులు, పాలకవర్గసభ్యుల సహకారంతో మంచాల పీఏసీయస్ సేవలను రైతులకు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. రైతుల సంక్షేమానికే పెద్ద పీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షనే అమలు చేయాలి

ఇబ్రహీంపట్నం: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్టీయూ తెలంగాణ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం పీఆర్టీయూ మండల శాఖను ఎన్నుకున్నారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 317 జీఓ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. ఎన్నో నెలలుగా పెండింగ్ ఉన్న మెడికల్, సరెండర్ బిల్లులు, జీపీఎఫ్ రుణాలు, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు ప్రతినెల చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

నూతన కమిటీ ఎన్నిక: పీఆర్టీయూ తెలంగాణ ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షుడిగా పట్నం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు ఎన్నికైనట్లు రాజిరెడ్డి తెలిపారు. నూతన కమిటీ ఉపాధ్యాయుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ జిల్లా శాఖ జిల్లా దృష్టికి తీసుకురావాలని కోరారు.

సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: సర్పంచ్‌లు అందించిన సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కొనియాడారు. పదవీ కాలం పూర్తి చేసుకున్న కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో జైపాల్‌యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారెడ్డిని ఆయన సత్కరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

సమ్మెను జయప్రదం చేయండి

తుర్కయంజాల్: జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 16న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కార్మిక శాఖ అధికారి ప్రమోద్‌కు శుక్రవారం నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పానుగంటి పర్వతాలు, ఓరుగంటి యాదయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు దశల వారీగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపు నిధులను తగ్గించడంతో పాటు, పనిదినాలను తగ్గించి నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేటీకరణ పేరుతో దేశ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.